

మనిషిని మహోన్నతుడిగా
తీర్చిదిద్దేది విద్య ఒక్కటే..
- మహాత్మా జ్యోతీరావ్ ఫూలే


# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 | సంచిక : 45 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 06-06-2021 ) | పేజీలు : 5

/ janaswaramNEWS / 9642067900


## రెండేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనపై విశ్లేషణ

- జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తమ్మిరెడ్డి శివశంకర్



న్యూస్ ( జనస్వరం ) : వైసీపీ ప్రభుత్వం రెండు సంవత్సరాల ప్రభుత్వ పాలన గురించి విశ్లేషణ చేసిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీ తమ్మిరెడ్డి శివశంకర్ గారు... ఆయన మాట్లాడుతూ మొట్ట మొదటసారిగా ఈ వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్య ప్రక్రియ, రాజకీయ ప్రక్రియ రెండూ విఫలం అయ్యాయి. ఈ పార్లమెంటరీ ప్రజా వ్యవస్థలో ప్రతిపక్షం, మీడియా, న్యాయ వ్యవస్థ ఒక భాగం. కానీ, గడిచిన రెండు ఏళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్షానికి ఉన్న గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. అలాగే ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతున్న మీడియాను భయభ్రాంతులకు గురి చేయడం, న్యాయ వ్యవస్థ మీద ఆ పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా మాట్లాడటం చూశాం. రాజ్యాంగం మనకు కల్పించిన " అందిరికి సమన్యాయం " అనే వ్యవస్థను తుంగలో తొక్కారు. ప్రజలచేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి ఒక రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా ఉండాలి కానీ, ఒక పార్టీకే కొమ్ము కాయడం దారుణం. ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంటారు కానీ, వైయస్సార్ ప్రభుత్వం అని అనరు. గత రెండు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ తప్పొప్పులను ప్రశ్నించిన వారి మీద అన్యాయంగా కేసులు పెట్టి వేధించడం చూశాం. జరిగిన ఎన్నికల్లో ప్రజాస్వామ్యమాన్ని ఎంత అపవిత్రం చేశారో కళ్ళారా చూశాం. రాజకీయాలు ప్రజాస్వామ్యానికి పట్టు కొమ్మలు అనే విషయాన్ని మరిచి, ఈ ప్రభుత్వం పూర్తిగా నియతృంత్వ ధోరణి పరిపాలన సాగించడమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తోంది. గత రెండేళ్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే అప్పుల ఊబిలోకి కూరుకపోయింది. రాష్టం విడిపోయినపుడు ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఇపుడు ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పొంతన లేదు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం 4.47 లక్షల కోట్ల అప్పుల్లో ఉంది. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి 1.60 లక్షల కోట్ల అప్పు చేసింది. వీటిని బట్టి చూస్తే అప్పులు చేస్తేనే రాష్ట్రాన్ని నెగ్గుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ వాస్తవ పరిస్థితులు చూసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం ( **మిగతా 3లో**)

## పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం

- జనసేన పార్టీ కార్యదర్శి, పర్యావరణ వేత్త శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ గారు



న్యూస్ ( జనస్వరం ) : పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత... కానీ నేడు ఆ ప్రభుత్వాల బారి నుంచే పర్యావరణాన్ని పరిరక్షించుకునే పరిస్థితులు దాపురించడం మన దురదృష్టమని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్య బొలిశెట్టి పేర్కొన్నారు. పర్యావరణ చట్టాలను పక్కాగా అమలు చేసే అధికారులు, అర్థం చేసుకునే ప్రజలు ఉన్నప్పుడు మాత్రమే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. ప్రజాప్రతినిధులుగా గెలిచిన ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుంటే.. ఏడాదికోసారి ఇలా పర్యావరణ పరిరక్షణ దినోత్సవం జరుపుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శనివారం 'మన నుడి – మన నది' విభాగం నుంచి పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక వెబినార్ నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీ సత్య బొలిశెట్టి మాట్లాడుతూ "గాలి, నీరు, నింగి, నిప్పు, నేల అనే పంచభూతాల వల్లే మానవ మనుగడ సాధ్యమవుతుంది. వీటిలో ఏ ఒక్కటి లోపించినా జీవనం అస్తవ్యస్తమవుతుంది. మానవుడు విచక్షణారహితంగా సహజ వనరులను కలుషితం చేయడం వల్ల భూతాపం పెరిగి పర్యావరణంలోపెనుమార్పులు (**మిగతా 3లో**)

## గంగవరం గ్రామానికి తక్షణమే త్రాగునీటి సౌకర్యం కల్పించాలని జనసేన నాయకులు వినతి



విశాఖపట్నం ( జనస్వరం ) : మత్స్యకార గ్రామం గంగవరం గత పది సంవత్సరాలుగా అభివృద్ధి నోచుకోలేని గ్రామంగా మిగిలిందని ప్రజలు నిత్యం మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తక్షణమే ప్రజలకు మంచినీటి సరఫరా కొరకు మంచినీటి ట్యాంకర్లను గంగవరం గ్రామానికి పంపించాల్సిందిగా, అలాగే వీధి వీధి కి మంచినీటి బోర్లు వేయాలని, గంగవరం గ్రామానికి స్మశాన వాటిక లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే స్మశాన వాటికను నిర్మాణం చేయాలని, సి.సి రోడ్లు,కాలవలు, సీ.సీ కల్వర్టులు నిర్మాణం చేయవలసిందిగా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గారికి 64 వ వార్డు కార్పొరేటర్ శ్రీ దల్లి గోవింద్ రెడ్డి గారు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## రాజంపేటలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి : జనసేన నాయకులు శివప్రసాద్




కడప ( జనస్వరం ) : రాజంపేటలో కరోనా మూడవ దశవైపు వేగంగా రూపాంతరం చెందే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారని, ఇప్పటికే కోవిడ్ సెకండ్ వేవ్ వల్ల ఎంతోమంది ప్రజలు ఆక్సీజన్ అందక తమ ప్రాణాలు కోల్పోయారని జనసేన నాయకులు శివప్రసాద్ గారు అన్నారు. ఆయన మాట్లాడుతూ రాజంపేట ప్రాంతంలో పునరావృతం కాకుండా ఉండాలంటే రాజంపేటలో ఆక్సీజన్ ప్లాంట్ నిర్మాణం జరిగితే ప్రజల ప్రాణాలను కాపాడవచ్చుని సూచించారు. రాజంపేట ప్రాంతంలో దాదాపు లక్షలకు పైగా జనాభా ఉన్నారని, కావున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆక్సీజన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పేదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

## అంబులెన్స్ దాడిని అరికట్టండి : నెల్లూరు జనసేన నాయకులు షానవాజ్



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు జిల్లా అంబులెన్స్ డ్రైవర్స్ వారికీ ఇష్ట వచినట్లుగ రేట్లు వసూలు చేస్తున్నారని నెల్లూరు జనసేన నాయకులు షానవాజ్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదాహరణకు నెల్లూరు పెద్దాసుపత్రి నుoచి పొగతోటకు 3 కిలోమేటర్ల గాను 5వేల నుంచి 10వేల రూపాల వరకు వసూలు చేస్తున్నారు. ఇంకా నారాయణ హాస్పిటల్ కి ఐతే లేదా మరి ఏ ఇతర దూర ప్రాంతాలకైతే వారు చెప్పిందే రేటుగ వుంది. వారి అవసరన్ని బట్టి పేద మధ్య తరగతి మరియు బడుగు బలహీన వర్గాలుఐతే చాల దారుణంగ వుంది. కనుక నెల్లూరు జిల్లా ఉపరవాణ కమీషనర్ వారు చొరవ తీసుకోని పై సమస్య పై కఠినమైన చర్యలు తీసుకోవాలని, దూరాన్ని బట్టి ఛార్జ్ చేయాలని సూచిస్తూ ప్రతి అంబులెన్స్ పై స్టికర్ అంటించాలని, లేనిచో ముఖ్యమైన ప్రదేశాలలో కిలోమిటర్ కి ఇంత అని సూచిస్తూ పట్టికని ఏర్పాటు చేయాలని కోరుతున్నాము అన్నారు. అలాగే గత ముడువారాల క్రితం ఈ విషయమై వినతిని అందించామని, కానీ ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ నాయకులు శ్రీపతి రాము గారు, సాయి, సంపత్, కమల్, సందీప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

సంపాదకీయం

## సమాచార హక్కు చట్టం

**సమాచార హక్కు చట్టం :**

సాధారణంగా మనం ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళినా, మనకు కావల్సిన సమాచారం పొందుట అంతా సులభం కాదు. దాదాపు చాలా చోట్ల లంచం ఇచ్చుకోనిదే ఫైలు కదలని పరిస్థితి. అదే సామాన్యుడు ఏ కార్యాలయానికి వెళ్ళినా పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం అయితే చాలా కష్టంతో కూడుకున్న పని. వీటన్నింటిని పరిగణలోనికి తీసుకొని, భారత ప్రభుత్వం 2005 లో సమాచారహక్కు చట్టాన్ని రూపొందించినది. ఇది ఒకవిధంగా చెప్పాలంటే, నిజంగా వినియోగదారుని చేతిలో రామబాణం లాంటిది. వినియోగదారులు అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిందేనని నిర్దేశిస్తుంది. ఇది అవినీతిని అంతంచేసే ఒక ప్రక్రియకు నాంది. ప్రముఖ ఉద్యమకారిణి అరుణారాయ్ చెప్పినట్లు "ప్రభుత్వయంత్రాగం స్వచ్ఛందంగా ప్రజలకు సమాచారం అందించాలన్నదే సహచట్టం ప్రధానోద్దేశం".

అంతర్జాలంలో జీవోల ప్రతులను ఈ వెబ్ నుంచి పొందవచ్చు. www.goir.ap.gov.in రాష్ట్ర ప్రభుత్వం - www.apic.gov.in అలాగే కేంద్ర ప్రభుత్వం అయితే www.cic.gov.in ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారం కోసమే. ఆఫీసులకు వెళ్ళలేనివాళ్ళు అంతర్జాలంలో సమాచారాన్ని వీటిద్వారా పొందవచ్చు. www.rtionline.gov.in దరఖాస్తుదారు ఏ కార్యాలయం నుంచైనా తనకవసరమైన సమాచారాన్ని 30 రోజులలోపు పొందవచ్చు. గడువులోగా సమాచారం రానియెడల ప్రజాసమాచార (P.I.O) అధికారికి రు.10/- రుసుం చెల్లించి దరఖాస్తు చేసి 30 రోజులలోపు సమాచారం పొందవచ్చు. ఫీజు కార్యాలయంలో చెల్లించి రశీదు పొందవచ్చు. లేదా పోస్టల్ ఆర్డర్ పోస్టాఫీసులో కొని జతపర్చాలి. నాన్ జుడీష్యల్ స్టాంప్ దరఖాస్తునకు అంటించాలి. నాన్ జుడీష్యల్ స్టాంప్ కేంద్రప్రభుత్వ కార్యాలయాలల్లో చెల్లదు. 30 రోజులలోపు సమాధానం రానియెడల రాష్ట్రసమాచార కమిషన్ కు దరఖాస్తు చేస్తూ తను ఇంతకుముందు సమర్పించిన దరఖాస్తు నకళ్ళను జతపరచవలెను. ప్రభుత్వం నుంచి లబ్ది పొందుతున్న జాతీయ పార్టీలు కూడా ప్రభుత్వ సంస్థల్లాంటివేనని, సమాచార హక్కుచట్టం వాటికి కూడా వర్తిస్తుందని జాతీయ సమాచార కమిషన్ తీర్పుయిచ్చింది. కానీ దేశంలోని పార్టీలు దీని అమలుకు వ్యతిరేకిస్తున్నాయి. ఇది అమలుపర్చిననాడు దేశంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అవినీతిని సమూలంగా నిర్మూలించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**సమాచార హక్కు :**

ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు (Right to Information). 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమచారాన్ని పొందవచ్చు. ఇంతకుముందు పార్లమెంటు, లేక విధాన సభ లేక విధాన పరిషత్ సభ్యులకు గల ఈ సౌకర్యాన్ని, ఈచట్టం ద్వారా ప్రజలందరికి కలిగింది, ప్రభుత్వ అధికారులు అడగకపోయినా వారంతట వారే విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 16 అంశాల గురించి సమాచారం ఇవ్వాలి.




దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద స్పష్టంగా రాసి ఉంచాలి.

**సమాచారం :**

రికార్డులు, పత్రాలు, మెమోలు, ఈ మెయిళ్లు, అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు, ఉత్తర ప్రత్యుత్తరాలు, లాగ్ పుస్తకాలు, ఒప్పందాలు, నివేదికలు, నమూనాలు, తనిఖీ రికార్డులు మొదలైనవి. ఈ సమాచారం ఎలక్ట్రానిక్ రూపంలోనైనా వుండవచ్చు.

**ఉదాహరణకు :**

* రేషన్ డీలరు కార్డులు, అమ్మకాల వివరాలు
* ప్రాథమిక ఆరోగ్యకేంద్రము వార్షిక నిధులు, ఖర్చులు, లబ్దిదారుల వివరాలు
* ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారులు, వారికి అందిన సహాయం
* జిల్లా ప్రజా ప్రతినిధులు (ఎంపీ, ఎమ్మెల్యే) నియోజకవర్గ అభివృద్ధి నిధులు వినియోగపు వివరాలు
* ఎన్నికల కమిషనర్ కార్యాలయం నుండి వివరాలు
* ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తుల వివరాలు.. మొదలగునవి

ఏ ప్రభుత్వ యంత్రాంగము వద్దనున్న సమాచారమునైనను సేకరించుకొనే హక్కును సమాచార హక్కు చట్టము 2005 కల్పించుచున్నది. అంటే, సదరు సమాచారమును కలిగిన పనులు, పత్రాలు, రికార్డులు తనిఖీ చేసేందుకు, వాటి యొక్క నోట్సు తీసుకొనేందుకు, ధృవీకృతప్రతులుపొందేందుకు, ఏదైనాపదార్థము యొక్క ధృవీకృత నమూనాలు పొందేందుకు, కంప్యూటర్ లేదా ఏదైనా పరికరములో నిక్షిప్తము చేయబడిన సమాచారమును డిస్కెట్లు, ఫ్లాపీలు, టేపులు, వీడియో కేసెట్లు లేదా ఏ ఇతర ఎలక్ట్రానిక్ రూపములో గాని లేదా వాటి ప్రింట్లు గాని పొందేందుకు లేదా సమాచారమును సేకరించుకొనే హక్కును సమాచార హక్కు చట్టము అందుబాటులోకి తెచ్చినది.

**అన్వయింపులు :**

ప్రభుత్వం, న్యాయ, శాసన వ్యవస్థల సంస్థలు, ప్రభుత్వం ఇచ్చే పాక్షిక నిధులతో నడిచే సంస్థలు పౌరులు కోరిన సమాచారాన్ని ఇవ్వాలి. అంటే జిల్లాపరిషత్ లు, పురపాలక సంఘాలు, గ్రామపంచాయితీలు, కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, ఇతర రెవిన్యూ అధికార కార్యాలయాలు, విద్యాశాఖ, పౌరసరఫరాల శాఖ, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ బ్యాంకులు, సంస్థలు మొదలైనవన్నింటికి ఈ చట్టం అన్వయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా లేక గూఢచార సంస్థలకి మినహాయింపు వుంది. అయితే, అవినీతి ఆరోపణలు మరియు మానవ హక్కుల అతిక్రమణలకు సంబంధించిన సమాచార విడుదల సందర్భములో ఈ మినహాయింపు వర్తించదు. ఈచట్టము క్రింద కొన్ని నియమాల క్రింద సమాచారమును ఇచ్చేందుకు మినహాయింపు ఉన్నది. అయితే, వాటిలో బహుళ ప్రజా ప్రయోజనము దృష్ట్యా సమాచారము ఇచ్చేందుకు కూడా అవకాశము ఉన్నది.

**పద్ధతి :**

సమాచారం అవసరమైన వారు, సంబందిత కార్యాలయం ప్రజా సమాచార లేక సహాయ ప్రజా సమాచార అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు తెల్ల కాగితంపై రాస్తే చాలు. వ్రాయటం తెలియకపోయినా సమాచారము సక్రమముగా కోరే అవగాహన లేకపోయినా సంబంధిత పౌర సమాచార అధికారి వారు తగిన సహాయము/ ఏర్పాటు చేస్తారు. తెల్లకార్డున్న పేదలకు, గ్రామస్థాయి సంస్థల్లో అడిగే సమాచారానికి దరఖాస్తు రుసుము లేదు. మండల స్థాయిలో రూ. అయిదు, జిల్లా స్థాయిలో రూ.పదికి మించి రుసుము వసూలు చేయరాదు. అడిగిన సమాచారం ఇవ్వడానికి అయ్యే ఖర్చు మాత్రం దరఖాస్తుదారు నుంచి వసూలు చేయవచ్చు. అడిగిన తరువాత నెల(గరిష్టం 30) రోజులు దాటితే, ఎంతటి సమాచారమైనా ఉచితంగా ఇవ్వాలి. దరఖాస్తు స్వీకరణ రసీదు తీసుకోవాలి. ఆ తేదినుండి 30 రోజులలోగా సమాచారాన్ని ఇవ్వాలి. ఇవ్వలేకపోతే లేక తిరస్కరించినట్లయితే దానికి కారణాలను తెలపాలి. ఏ సమాచారము ఇవ్వకుండా దరఖాస్తుకు ప్రతిస్పందించకుండా ఉంటే 30 రోజులు ముగిసిన తరువాత ఆ దరఖాస్తును తిరస్కరించినట్లుగా భావించబడును. అంతకుముందు, సమాచార ప్రతిని అందజేయటానికి అయ్యే ఖర్చు చెల్లింపమని దరఖాస్తుదారుని కోరవచ్చు. అటువంటప్పుడు, దరఖాస్తు దారుడు డబ్బు చెల్లించటానికి అవసరమైన, తీసుకొన్న సమయాన్ని గడువునుండి మినహాయిస్తారు. తిరస్కరించిన లేదా ప్రతిస్పందించని దరఖాస్తు విషయములో లేదా ఇచ్చిన సమాచారములో లోపాలు, వాస్తవ విరుద్ధాలు లేదా తప్పులు ఉన్నవని భావించేటట్లయితే దరఖాస్తుదారు సంబంధిత అప్పిల్లేట్ అధికారి వారికి అప్పటికి సమాచారము సక్రమముగా లేదా అసలు అందకపోతే సంబంధిత సమాచార కమీషన్ వారికి విహిత రీతిన అప్పీలు చేసుకొవచ్చు.

ఈ దిగువ సందర్భములలో ఏ వ్యక్తి అయిననూ సంబంధిత కేంద్ర సమాచార కమిషన్/రాష్ట్ర సమాచార కమిషన్ వారికి నేరుగా ఫిర్యాదు చేయవచ్చు:

ఏదేని ప్రభుత్వ యంత్రాంగములో సమాచారముకొరకు దరఖాస్తుసమర్పించేందుకు గాని అప్పీలు స్వీకరించేందుకు గాని సంబంధిత పౌర సమాచార అధికారి లేదా సహాయ పౌర సమాచార అధికారి లేదా అప్పిల్లేట్ అధికారి వారిని నియమించలేదను లేదా ఖాళీగా ఉందను కారణముపై స్వీకరించుటకు తిరస్కరించిన దరఖాస్తు విషయములో సమాచారము ఇచ్చేందుకు చెల్లించకోరిన ఫీజు అసంబద్ధముగా ఉన్నదని భావించినట్లయితే సమాచారము కోరుచూ నేరుగా సంబంధిత కేంద్ర సమాచార కమిషన్/రాష్ట్ర సమాచార కమిషన్ వారికి దరఖాస్తు చేయరాదు.

సహ చట్టం వివరణలు సమాచారం ఇచ్చేందుకు చట్టంలో నిర్దేశించిన రుసుం మినహా ఇతరత్రా ఎలాంటి అదనపు ఫీజు దరఖాస్తుదారుల నుంచి వసూలు చేయకూడదని సమాచార ప్రధాన కమిషనర్ తేల్చి చెప్పారు. సాధారణంగా దరఖాస్తు రుసుం 10 రూపాయలు వసూలు చేయాలి. ఇది కాక ముద్రణ రూపంలో సమాచారాన్ని ఇస్తే ప్రతి పేజీకి 2 రూపాయలు చొప్పున ఫోటోస్టాట్ ఖర్చుల్ని కూడా వసూలు చేయవచ్చు. కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రం దీనికి మినహాయింపు ఉంటుందని సమాచార కమిషనర్ పేర్కొన్నారు. ప్రత్యేకంగా పుస్తకాలు, మ్యాప్‌లు, ప్లాన్లు, డాక్యుమెంట్లు సమకూరిస్తే ఇందుకు సంబంధించిన రుసుంను దరఖాస్తుదారుడి నుంచి వసూలు చేయవచ్చు. అలాగే సమాచారాన్ని తపాలా ద్వారా పంపితే అందుకయ్యే ఖర్చుల్ని కూడా దరఖాస్తుదారుడే చెల్లించాల్సి ఉంటుంది.

ప్రభుత్వాధికారులు, ఉద్యోగుల ఆస్తి పాస్తుల వివరాలు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుదారులకు తప్పనిసరిగా ఇవ్వాలి.

**( నోట్ : మిగతా జనస్వరం వెబ్సైట్ నందు చదవగలరు )**

**#Written By**
**కొన్నిపాటి రవి**
**ట్విట్టర్ ఐడి : @KPR_ఇండియా**

## రెండేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనపై విశ్లేషణ

( మొదటి పేజీ తరువాయి )

అప్పులు పెంచుకుంటూ పోతోంది. కానీ, ఆదాయ మార్గాలు ఒక్కటి కూడా కనిపించడం లేదు. గత రెండేళ్లలో ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి వచ్చిన దాఖలాలు లేవు. పరిశ్రమ రంగాన్ని వెనక్కి నెట్టేయడమే కాకుండా పూర్తిగా నిరుద్యోగులను మరింత వెనక్కి నెట్టేసేలా ప్రభుత్వ తీరు కనిపిస్తోంది. మన రాష్ట్రం " ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ " లో దేశంలోనే నెం.1 గా ఉంది. కానీ పరిశ్రమలు ఎందుకు రావట్లేదు ? ఇక్కడ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. పక్క రాష్ట్రాలు అయిన మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక పరిశ్రమలు రప్పించుకోవడంలో విజయవంతమైన పాత్ర పోషిస్తున్నాయి. మన రాష్ట్రం అట్టడుగుకి వెళ్తున్న చోద్యాన్ని చూస్తున్నాం. దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ మోహన్ దాస్ ఫాగి గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ టెర్రరిజం ఉందని వ్యాఖ్యానించడం, ప్రభుత్వాన్ని హెచ్చరించడం చూశాం. ప్రజలను గందరగోళానికి గురి చేయడం, మూడు రాజధానుల పేరిట నిర్ణయాలు తీసుకోవడం ప్రజాపాలన అసంబద్ధంగా కొనసాగడమే కాక, దేశం మొత్తం మనం తీసుకునే అనాలోచిత నిర్ణయాలని అపహాస్యంగా చూస్తున్నాయి. ఒక అనాలోచిత ఇసుక పాలసీని తీసుకొచ్చి కొన్ని లక్షల భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడటం చూశాం. అలాగే వారికి ఇప్పటికీ సరైన న్యాయం చేయలేకపోవడం, ఇసుక కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలను చూస్తున్నాం. 25 లక్షల ఇళ్ల పట్టాలు అని చెప్పి ఇస్తున్న భూములు న్యాయబద్ధంగా ఇవ్వలేదన్నదని చూస్తున్నాం. ప్రభుత్వ భూములను, దేవాదాయ, యూనివర్సిటీల భూములు, ప్రజలకు ఉండటానికి వీలు కాని భూములను ఇవ్వడం చూస్తే ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజారోగ్యం పడకేసిందని స్పష్టంగా కనిపిస్తోంది. గత ఆగస్టులో కొంత మంది మెడికల్ స్టాఫ్ ను తీసుకొని తర్వాత డిసెంబర్ లో తొలగించారు. ఇలా వారికి ఇష్టం వచ్చినట్టు చేయడం వలన మెడికల్ సిబ్బంది కూడా అసహనానికి గురవుతున్నారు. కోవిడ్ 19 ప్రారంభ దశలో ప్రజలలో నిర్లిప్త ధోరణి ప్రభుత్వం కల్పించడం, పారాసిటమల్, బ్లీచింగ్ పౌడర్ వాడితే వెళ్తుంది అనే భావన ప్రజల్లో కల్పించి కొంత మేర నిరవగాహన కల్పించారు. కోవిడ్ 19, 2 వేవ్ వస్తుందని తెలిసినా అందుకు తగ్గ ప్రణాళికలు లేకుండా అజాగ్రత్తగా ఉండటం వల్ల మన రాష్ట్రం మరింత ఎక్కువగా కోవిడ్ బారిన పడింది. కోవిడ్ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. పోలవరం ప్రాజెక్ట్ మన రాష్ట్రానికి గుండె లాంటిది. అలాంటి ప్రాజెక్ట్ ను నత్తనడకన సాగించడం దౌర్భాగ్యం. కేంద్ర ప్రభుత్వమే ఆర్థిక వనరులు సమకూరుస్తున్నపుడు రాష్ట్ర ప్రభుత్వం ఇంత అజాగ్రత్తగా ఎందుకు వ్యవహరిస్తుందో చెప్పాల్సిన అవసరం ఉంది. ఇంగ్లీష్ మీడియం అని చెప్పి ప్రజల్లో కొంత భయోందోళన కలిగించారు. చివరికి సుప్రీం కోర్టు వరకూ ఈ సమస్య వెళ్ళి, రాష్ట్ర ప్రభుత్వం మొట్టికాయలు తినడం చూశాం. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ప్రభుత్వ కార్యాలయాలకు వారి పార్టీ రంగులు వేయడం వల్ల వేల కోట్లు ప్రజాధనం వృధా అయింది. సంక్షేమ పథకాలు అనేవిరాజ్యాంగంలోకల్పించినఆదేశికసూత్రాలు. అవి ప్రజల హక్కు. రాజ్యాంగంలో ఆర్టికల్ 38, 39, 41, 46 ద్వారా రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికీ అందాల్సిన పథకాలు. ఇవి ప్రభుత్వాలు అందించే భిక్ష కాదు. రాజ్యాంగం ద్వారా వచ్చే మన హక్కు. సంక్షేమ పథకాలు అనేవి రాజ్యాంగ బద్ధంగా ప్రజలకు కల్పించిన హక్కు. కానీ ఈ ప్రభుత్వాలు తామే సొంతంగా కనిపెట్టి ఇస్తున్నట్టు ప్రచార ఆర్భాటాలు చేయడం చూస్తున్నాం.

## వైసీపీ ప్రభుత్వం పబ్లిషిటీ కోసం కోట్లు ఖర్చు, అభివృద్ధి శూన్యం : జనసేన నాయకులు, లాయర్ జయరాం రెడ్డి గారు



అనంతపురం (జనస్వరం): గతసంవత్సరమే రాష్ట్ర ప్రభుత్వం 28 లక్షల ఇళ్లు కడతామని గొప్పగాపబ్లిసిటీచేసుకొనిరాష్ట్రవ్యాప్తంగావందల కోట్లు ఖర్చు పెట్టి పబ్లిసిటీ చేసి ప్రారంభించారని అనంతపురం జిల్లా జనసేన నాయకులు, లాయర్ జయరాం రెడ్డి గారు ధ్వజమెత్తారు. అయిపోయిన పెళ్ళికి మళ్ళీ మేళం ఉన్నట్లుగా మరలా ఈరోజు 28 లక్షల ఇళ్లు కడతామని వందల కోట్లు పబ్లిసిటీ కోసం ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఇటువంటి తరుణంలో ఖర్చుపెట్టడం అవసరమా ? అని సూటిగా ప్రశ్నించారు. రోజు ఇలా వందల కోట్లు ప్రకటించిన పథకాలకే మరీ మరీ వందలకోట్లు తగలేసి ఈ విధంగా ప్రజల సొమ్మును దుర్వినియోగ చేయడం ఎంతవరకు సమంజసం. ఈ పెట్టే డబ్బు ఏదో కరోనాతో ఉన్నటువంటి ఈ తరుణంలో పబ్లిక్ హెల్త్ కోసం ఖర్చు పెడితే ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ పబ్లిసిటీ పిచ్చి ఏంటో అర్థం కావట్లేదన్నారు. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న సొమ్ము అది ప్రజల సొమ్ము అని మర్చిపోకూడదని, తమ పార్టీ కాదని తెలుసుకోవాలని సూచించారు. కేవలం ప్రభుత్వం ధోరణి చూస్తుంటే కక్ష సాధింపులు తప్ప రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా పక్కన పెట్టి కక్ష సాధింపు ముందుకెళ్తోంది. వైసీపీ ప్రభుత్వంపూర్తిగావిఫలమైంది.వీరిఅసమర్థతను కప్పిపుచ్చుకోవడం కోసం కేవలం ఈ రోజు తమ డప్పు తమే వాయించుకుంటూ పబ్లిసిటీ కోసం వందల కోట్లు ప్రజాధనాన్ని వృధా చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతున్నటువంటి సంక్షేమ పథకాల్లో కేంద్రం వాటా లేదు అని మీరు చెప్పగలరా? రాష్ట్ర ప్రభుత్వమే మొత్తమంతా ఖర్చు పెడుతున్నట్లు గొప్పలు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం? అని ధ్వజమెత్తారు ...

## పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం

( మొదటి పేజీ తరువాయి )

చోటు చేసుకుంటున్నాయి. తద్వారా జీవరాశుల మనుగడకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మనిషి సృష్టిస్తున్న కాలుష్యం వల్ల ప్రతి ఏడాది దాదాపు నాలుగు వేల నుంచి ఆరు వేల జీవజాతులు అంతరించిపోతున్నాయి. మరో 10 లక్షల జీవరాశులు అంతరించిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని 2019లో యునైటెడ్ నేషన్స్ తన రిపోర్టులో పేర్కొంది. పర్యావరణ విధ్వంసమే కరోనాకు కారణమని ఇటీవల ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ రాకేష్ కుమార్ మిశ్రా చెప్పిన విషయం మనందరం ఒకసారి గుర్తు చేసుకోవాలి. అడవుల సంరక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకొచ్చాయి. అయితే చట్టాలు అమలు మాత్రం అంతంత మాత్రంగానే చేపట్టడంతో అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయాయి. 2003 సంవత్సరంలో నేషనల్ ఫారెస్ట్ కమిషన్ అని పెట్టి 20 శాతం ఉన్న అడవులను 33 శాతానికి పెంచడానికి కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. దీనికోసందాదాపురూ.20లక్షలకోట్లవరకుఖర్చు చేయాలని నిర్ణయించాయి. అయితే ఆ లెక్కలన్నీ కాగితాలకే పరిమితం కావడంతో అడవులు ఎక్కడా పెరిగిన దాఖలాలు కనిపించలేదు. గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకొస్తే తప్ప పర్యవరణ పరిరక్షణ సాధ్యం కాదు. అటువంటి నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఒక్కరే.. నదులను ఎలా ఆక్రమించాలి, సహజ సంపదైన ఇసుకను ఎలా దోచుకోవాలి, గనులనుఎలాకొల్లగొట్టాలనేరాజకీయనాయకులు ఆలోచిస్తున్నారు తప్ప.. సహజ వనరులను భవిష్యత్తు తరాల కోసం కాపాడాలన్న స్పృహ ఉన్న ఒక్క నాయకుడు కూడా ఆసియా మొత్తం మీద నాకు కనిపించలేదు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని ఆలోచించే ఏకైక నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాత్రమే. అందుకే పార్టీ సిద్ధాంతాలలో పర్యావరణాన్ని కాపాడే అభివృద్ధి ప్రస్థానం అని పెట్టారు. అలాగే మన నుడి మన నది అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఒక్క మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం అమలయ్యేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి సహజ వనరుల దోపిడిపై జనసేన మన నుడి మన నది విభాగానికి ఫిర్యాదులు వస్తున్నాయి. కరోనా మహమ్మారి శాంతించాక వీటిపై పార్టీ దృష్టి సారిస్తుంది" అన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషిచేయాలి : జనసేన నాయకులు



విజయనగరం ( జనస్వరం ) : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక 42వ డివిజన్, కామాక్షినగర్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జనసేన పార్టీ నాయకులు,జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఏడు సిద్ధాంతాల్లో ముఖ్యమైన సిద్ధాంతం పర్యావరణ పరిరక్షణ ఒకటని,దానిలో భాగంగా అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం కాలుష్యనివారణకోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటి వరకు ఎన్నోకార్యక్రమాలు చేపట్టామని,భవిష్యత్ లో కూడా చేపడతామని తెలుపుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పిడుగు సతీష్,జిల్లా చిరంజీవి యువత ముఖ్య సభ్యులు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, యాగాటి నలమారాజు, శ్రీను పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



తెలంగాణ ( జనస్వరం ) : తెలంగాణ రాష్ట్ర ఏడవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలతో జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గంలో ఉన్న అన్ని డివిజన్ ప్రెసిడెంట్ లతో కలిసి బాలానగర్ మరియు మూసాపేటలో పేద ప్రజలకు ఆహార పొట్లాలు పంచిపెట్టారు. జనసేన నాయకులు మాట్లాడుతూ కోట్లాది మంది తెలంగాణ బిడ్డల ఆశలు ఆకాంక్షల ప్రతిరూపమే ఈ తెలంగాణ రాష్ట్రము. వేలాది మంది వీరుల త్యాగ ఫలితము తోటే ఈ తెలంగాణ రాష్ట్రము ఏర్పడింది అని అన్నారు. ప్రభుత్వాల నుంచి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగినా మా అధినేత పవన్ కళ్యాణ్ గారు జన సైనికులు వీర మహిళలు ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వాలపై పోరాడుదాం అని అన్నారు. భవిష్యత్తులో సమస్యలపై జనసేన పార్టీ తరుపున ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వివిధ డివిజన్ల ప్రెసిడెంట్ లు 114 డివిజన్ ప్రెసిడెంట్ కొల్లా శంకర్, 117 డివిజన్ ప్రెసిడెంట్ అడ్వకేట్ నాగేంద్ర బాబు 118 డివిజన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు 121 డివిజన్ ప్రెసిడెంట్ మహేశ్ మరియు జనసైనికులు రాము వినోద్ కుమార్, వెంకట్రావు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనితీరు – ప్రచారం ఎక్కువ అభివృద్ధి : జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామమోహన రావు (గాంధీ)



కృష్ణా ( జనస్వరం ) : వైసీపీ ప్రభుత్వం 2 సంవత్సరాల ప్రభుత్వ పనితీరు ప్రచారం ఎక్కువ అభివృద్ధి తక్కువ అని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామమోహన రావు (గాంధి) అన్నారు. ప్రజల పరిస్థితి ముందు నుయి వెనక గోయి లాగా ఉంది. 2 సంవత్సరాల నుండి ప్రజలకు ఇసుకని తక్కువ ధరకి సప్లయి చేయటంలో విఫలం అయ్యారన్నారు. ఇసుక లేకపోవటం వలన ఇసుకపై ఆధారపడి పనిచేస్తున్న 80 లక్షల మంది రోజువారి కూలీలకు ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మద్యం రేట్లు నిత్యావసర సరుకులు రేట్లు పెరగటం వలన సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయక పోవటం సరైన గిటు బాటు ధర రాకపోవటం అన్నదాతలకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఎక్కడ అని అయోమయం పరిస్థితిలలో రాష్ట్ర ప్రజలు ఉన్నారు. సీయం గారు 2 సంవత్సరాలనుండి ఒక పరిశ్రమకు శంకుస్థాపన చేయకపోవటం దారుణమని అన్నారు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్వీరం చేయటం దీనివల్ల ప్రజలు ఆర్థికంగా నష్టపోవటం జరిగిందన్నారు. సంక్షేమం పేరుతోసంవత్సరానికి 15వేలు ఇస్తున్న డబ్బులు వారి అప్పులు వడ్డీకి సరిపోని పరిస్థితి ఏర్పడిందన్నారు. అభివృద్ధి లేక పరిశ్రమలు రాక ఐటి రంగం లేక ప్రజలు యువకులు పక్క రాష్ట్ర లకు వలస వెళ్తున్నారు. సీయం జగన్ మోహన్ రెడ్డి గారి అసమర్థత పరిపాలన వలన భవన నిర్మాణ కార్మికులు రోజు వారి కూలీలు కార్మికులు చదువుకున్న నిరుద్యోగులు రైతులు అందరు ఇబందులు పడుతున్నారు అని అన్నారు.

## ఆశా వర్కర్లకు మాస్కులు, ఆక్సీమీటర్లు, శానిటైజేషన్ అందించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ పాతంశెట్టి సూర్యచంద్ర



తూర్పు గోదావరి ( జనస్వరం ) : కరోనా బాధితులకు తగిన వైద్య సహాయం అందక పోవడం వల్ల ఎంతోమంది కోల్పోతున్నామని జనసేన పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ శ్రీ పాతంశెట్టి సూర్యచంద్ర గారు అన్నారు. గ్రామాల్లో కరోనా బాధితులకు వైద్య సేవలు అందించే ఏఎన్ఎం, ఆశ కార్యకర్తల వద్ద పల్స్ ఆక్సీమీటర్లు, థర్మల్ స్కానర్లు లేకపోవడం వల్ల జ్వరం తీవ్రత, ఆక్సిజన్ లెవెల్స్ చూడటానికి కుదరటం లేదు. ఈ రెండు పరికరాలు ఏర్పాటు చేస్తే వారి ఆరోగ్య పరిస్థితి పూర్తిగా తెలుస్తుందని తద్వారా వారికి తగిన మందులు ఇవ్వటం కానీ తీవ్రత ఎక్కువగా ఉంటే హాస్పిటల్ కి పంపించడం జరుగుతుందని వైద్య సిబ్బంది అందరూ కోరుచున్నారు. మరియు కరోనా రోగులకు వైద్యం చేస్తున్న కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు డాక్టర్లకు మాస్కులు, శానిటైజర్ లు,ఫేస్ షీల్డ్ సర్జికల్ గ్లౌజ్ లు పూర్తి స్థాయిలో లేకపోవడం వల్ల రోగుల దగ్గరకు వెళ్ళడానికి వారు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ద్వారా మా జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలకు కరోనా సామగ్రి కిట్లు సామాగ్రి అందజేసి తద్వారా మెరుగైన వైద్య సేవలు కోసం ప్రయత్నిస్తున్నాము అన్నారు. ఇప్పటివరకు 50 మంది ఏఎన్ఎంలకు, 70 మంది ఆశా కార్యకర్తలకు, కాట్రావులపల్లి, రాజపూడి ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఉన్న వైద్యులు మరియు వైద్య సిబ్బందికి థర్మల్ స్కానర్స్, పల్స్ఆక్సీమీటర్లు, ఫేస్ షీల్డ్ లు, సర్జికల్ గ్లౌజులు, N95 మాస్కులు, PPE కిట్లు, హెయిర్ క్యాప్ లు, శానిటైజర్ లు అందజేసామని అన్నారు.

## కనకదిన్నె బ్రిడ్జి పనులను, మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని పత్తికొండ జనసేన నాయకుల వినతి



కర్నూలు ( జనస్వరం ) : కర్నూలు జిల్లాలో పత్తికొండ నుండి కర్నూలుకి, వెళ్లే రహదారి కుంగిపోయి ఇప్పటికి 15 రోజులు అయినప్పటికీ, ఇంత వరకూ బ్రిడ్జికి సంబంధించిన మరమ్మతులు ఎక్కడ చేపట్టలేదు. అదేవిధంగా పత్తికొండ నుండి కర్నూలుకు, కర్నూల్ నుండి పత్తికొండకు, వచ్చే వాహనాలు దేవనకొండ క్రాస్, నుండి బిల్లేకల్లు, జూటూరు, చిన్నహుల్తి, మీదుగా పత్తికొండకు వస్తున్నందుకు ప్రయాణం చాలా దూరమౌతుంది. దీనితో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కావున పత్తికొండ నుంచి కర్నూలు కి వెళ్లే ప్రధాన రహదారి అయినా కనక దిన్నె బ్రిడ్జి కి త్వరగా మరమ్మతులు చేపట్టి వాహనాలు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అలాగే కనుక దిన్నె బ్రిడ్జి కి సంబంధించిన వివరాలు కూడా కలెక్టర్ ఆఫీస్ కు మెయిల్ ద్వారా పంపించి ఇప్పటికైనా మరమ్మతులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ గారిని విన్నపం తెలియజేసిన కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు C రాజశేఖర్ గారు కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనేసమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు ఇస్మాయిల్, చాంద్ భాషా, తిమ్మప్ప, రంగా, వీరేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల రహదారులను పట్టించుకోని పాలకులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా సీతంపేట మండలంలో అధ్వాన్నంగా గిరిజన గ్రామాల రహదారులున్నాయని ఆదివాసులు అంటున్నారు. గిరిజనులు గుడ్డిమీద గూడ నుంచి కుమ్మరిగండి రహదారి దుస్థితి మరీ అధ్వాన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీతంపేట మండలంలోని గిరిజన గ్రామాలైన గుడ్డిమీద గూడ, కుమ్మరిగండి ఈ గ్రామాలకు మండల కేంద్రం నుండి రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. సరైన రహదారులు లేక వాహనాలు నడవక మండల కేంద్రానికి రావాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుడ్డిమీద గూడ నుండి కుమ్మరిగండి గ్రామాలకు ఆటోలు కూడా నడిచే పరిస్థితి లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామాల్లో పాఠశాలకు ఉపాధ్యాయులు వివిధ గ్రామాల నుండి సరుకులు రవాణా చేసే వాహనాలు కూడా చేరుకోలేని పరిస్థితిలు ఉన్నాయని అన్నారు. అత్యవసర సమయాల్లో వాహనాలు కూడా రావుని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పట్టించుకొని త్వరగా రహదారిని మరమ్మతులు చేయించి గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఆనందయ్యను ఘనంగా సత్కరించిన జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు జిల్లా కృష్ణపట్నం గ్రామంలో వంశ పారంపర్య ఆయుర్వేద నిపుణులు అయినటువంటి శ్రీ బొణిగె ఆనందయ్య గారిని జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి కలిసి ఘనంగా సత్కరించారు. ప్రాచీన భారతదేశ వైద్య సంపత్తి విలువలు ప్రపంచానికి చాటిన మహాఋషి సుశ్రుతుడిలో కూడినటువంటి చిత్రపటాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి తరపున ఆనందయ్య గారికి అందించారు. కేంద్ర ఆయుర్వేద రీసెర్చ్ సంస్థ, రాష్ట్ర ఆయుష్ సంస్థల పరిశీలనల మీదట ఆనందయ్య గారి ప్రకృతి మందు పంపిణీకి అనుమతులు రావడం హర్షణీయమన్నారు. కరోనా మహమ్మారి పై పోరాటంలో ఇది ఎంతో కొంత సత్ఫలితాలివ్వడం దైవేచ్ఛగా అభివర్ణించారు. ఈ ప్రకృతి మందు పంపిణీ ప్రక్కదారి పట్టకుండా, నకిలీలు మార్కెట్ లో ప్రవేశించకుండా, దీన్ని తీసుకునే ప్రతిఒక్కరి వివరాలు సేకరిస్తూ పంపిణీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని కేతంరెడ్డి తెలిపారు. మందు తయారీ ప్రాంతంలో సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, బొబ్బేపల్లి సురేష్ నాయుడు, మల్లి శ్రీకాంత్ యాదవ్, సమాధి కస్తూర్రయ్య యాదవ్, చెరుకూరి హేమంత్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ రెండేళ్ల పాలన అస్తవ్యస్తంగా సాగింది, అభివృద్ధి లేదు : జనసేన నాయకులు గంధం శెట్టి దినకర్



కడప ( జనస్వరం ) : ఆంధ్ర ప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేకత విపరీతంగా గత రెండు సంవత్సరాలుగా పెరిగిపోయిందని రైల్వే కోడూర్ జనసేన పార్టీ నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ స్కీం మరియు తెలంగాణ తరహా పే స్కేల్స్ అమలు చేయడం లేదని ఉద్యోగులు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని విలేకరులకు గుర్తింపు కార్డులు, బస్సు పాసులు, ఇన్సూరెన్స్ సౌకర్యాలు ఇప్పటివరకు ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. విపరీతమైన లిక్కర్ రేట్లు , సరైన ఇసుక విధానం లేక బిల్డర్స్ మరియు బిల్డింగ్ నిర్మాణ కార్మికులు పూర్తి వ్యతిరేకంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలోని పదవ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు అసహనానికి గురయ్యారు. కారణం సరైన పరీక్ష విధానం తెలియక విద్యార్థులను వారి తల్లిదండ్రులను అయోమయ స్థితిలో ఉంచారన్నారు.

## మోపిదేవి కోవిడ్-19 క్వారంటైన్ సెంటరకు ప్రభుత్వం వెంటనే మందులు పంపించాలి : జనసేన నాయకులు



కృష్ణా ( జనస్వరం ) : మోపిదేవి మండలంలోని గురుకుల పాఠశాల జూనియర్ కాలేజీలో గత కోన్ని రోజులు క్రితం కరోనా బాధితులు కోసం క్వారంటైన్ సెంటర్ ప్రారంభించిన విషయం అందరికీ తెలిసినదే. ఈ సెంటర్ నందు కొంతమంది బాధితులు కూడ అడ్మిట్ అయ్యి ఉన్నారు. ఈ సెంటర్ నందు కరోనా పాజిటివ్ కేసులు, ఆక్సిజన్ శాతం 90 నుండి 93% ఉన్నవారిని అడ్మిట్ చేసుకోని వైద్యం చేస్తున్నారు. కొంత మంది దాతలు ముందుకు వచ్చి ఆక్సిజన్ మిస్సన్స్ కూడా ఇచ్చివున్నారు. నియోజకవర్గంలో ఈ సెంటర్ ఓపెన్ చేసిన తరువాత కరోనా బాధితులు చాలా సంతోషం పడినారు. ఇక్కడ కోవిడ్ క్వారంటైన్ సెంటర్ ఓపెన్ చేసినారు గానీ ఇప్పటి వరకు ఈ సెంటరకు ప్రభుత్వం వారు మందులు పంపకపోవటం చాలా బాధాకరంగా ఉంది. కరోనా బాధితులను అడ్మిట్ చేసుకుంటున్నారు మందులు మాత్రం బయట తెచ్చుకోండి అనీ చీటి వ్రాచి ఇస్తున్నారు. బాధితుల బంధువులు ఆ చీటి తీసుకోని, మోపిదేవి, చల్లపల్లి, అవనిగడ్డ మెడికల్ షాపులు చుట్టూ తిరుగుచున్నారు. డాక్టర్ గారు వ్రాచీన మందులు అన్నీ ఒకే షాపులో దొరకక చాలా ఇబ్బంది పడుచున్నారు. బయట మెడికల్ షాపులలో మందులు రేట్లు వేలుకు వేలు తీసుకుంటున్నారు. అసలే నీరుపేద కుటుంబాలు వారు. కరోనా జబ్బుతో బాధపడుచు వైద్యం కోసం వస్తే క్వారంటైన్ సెంటర్లో మందులు లేవు. ప్రభుత్వం మందులు ఇవ్వనప్పుడు ఈ కోవిడ్ క్వారంటైన్ సెంటర్ వలన ఉపయోగం ఏమిటి? అని జనసేన నాయకులు రాయపూడి వేణుగోపాల్ రావు ధ్వజమెత్తారు. అవనిగడ్డ 2 వ వార్డుకు చెందిన M. సాలి అనే ఒక 55 ఏళ్ళ మహిళాకు ఆక్సిజన్ శాతం 92 % ఉంది అడ్మిట్ అయ్యింది. ఇప్పటివరకు ఆమె బంధువులు మెడికల్ షాపులు చుట్టూ తిరుగుచున్నారు, డాక్టర్ గారు వ్రాచీన అన్నీ మందులు దొరకలేదు కోన్ని దొరికినాయి మందులు బిల్లు 4000 అయ్యింది. ప్రభుత్వం ఇవ్వవాల్చిన మందులు బయట తెచ్చుకొనే పరిస్థితి చాలా బాధాకరం. నిరుపేదలు ఎలా బ్రతుకుతారు? నియోజకవర్గం ఎంఎల్ఏ గారు, వైద్య అధికారులు వెంటనే స్పందించి కరోనా క్వారంటైన్ సెంటర్కు కావలిచిన మందులు తెప్పించి బాధితులకు మంచి వైద్యం అందించవలచినదిగా జనసేన పార్టీ తరుపున కోరుచున్నాము అని అన్నారు.

## దివ్యాంగుల సమస్యలను పట్టించుకోని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి గారు



గుంటూరు ( జనస్వరం ) : బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటన జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ బాపట్ల శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి గారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయ్యి మూడో సంవత్సరంలోకి వచ్చిన ఇంతవరకు నియోజవర్గం ఉన్న దివ్యాంగుల సమస్యలను పట్టించుకోలేదు. ఇప్పటికైనా బాపట్ల నియోజకవర్గంలోనే కోవిడ్ ప్రభావం ఎక్కువగా ఉన్నది. కావున నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులకు అందరకూ కోవిడ్ వ్యాక్సిన్ ఇంటివద్దకే అందించాలని మరియు వెంటనే వేయించవలసినదిగా నియోజకవర్గం శాసన సభ్యులు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి గారికి జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేయడమైనది.

## విశాఖలో తక్షణమే మద్య దుకాణాలను మూసివేయాలి : జనసేన నాయకులు ధర్మేంధ్ర




విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఇండస్ట్రియల్ బెల్ట్ మల్కాపురంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ వైన్ షాప్ దగ్గర ప్రజలు భారీగా గుమిగూడి కనిపించారు. మద్యం షాపు దగ్గర రానీ కరోనా మాంసం దుకాణాల దగ్గరికి వస్తుందా ? అని జనసేన నాయకులు ధర్మేంధ్ర ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి రాగానే మద్యపాన నిషేధం చేస్తాం అన్నారు. ఈ రెండేళ్ళు మాట తప్పుతూ మడం తిప్పుతూ వచ్చారు. ఈ కరోనా సమయంలో అయినా మద్యం షాపులు మూసి కరోనా వ్యాప్తిని అరికట్టాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్రంలో కరోనా కేసులు వేలాదిగా పెరుతున్నాయని అందుకు ఒక రకమైన కారణం ఈ మద్యం షాపులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో 62 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ప్రకాష్ గారు మరియు జనసేన శ్రేణులు నగేష్, సంతోష్ పాల్గొన్నారు.

## జనసైనికుడు యెర్రంశెట్టి హరిబాబు జన్మదిన సందర్భంగా రాజంపేటలో కరోనా బాధితులకు చిరు సహాయం



కడప ( జనస్వరం ) : జనసేనాని పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో రాజంపేట వాస్తవ్యుడు ఉద్యోగరీత్యా కువైట్ లో నివసిస్తున్న జనసైనికుడు, జనసేన ఎన్నారై కువైట్ సేవాదళ్ సభ్యుడు అయిన యెర్రంశెట్టి హరి బాబు జన్మదిన సందర్భంగా రాజంపేట పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంటర్ లో నోడల్ ఆఫీసర్ సురేష్ గారి సూచన మేరకు నలభై మంది కరోనా పేషంట్స్ కు పండ్లు , డ్రై ఫ్రూట్స్ అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట జనసేన నాయకులు కరోనా రోగులతో మాట్లాడి వారికి అన్ని వసతులు కల్పించారని, పౌష్ఠికాహారం ఇస్తున్నారు అని చెప్పగా రాజంపేట జనసేన పార్టీ తరపున అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కరోనా పేషెంట్లు వైద్యుల సూచన మేరకు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ త్వరగా కోలుకోవాలని, ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఎర్రంశెట్టి హరి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఆహార పోట్లాలూ పంపిణీ



కడప ( జనస్వరం ) : రైల్వేకోడూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో మఠ్రి రెడ్డి ప్రసాద్ పర్యవేక్షణలో విద్యాసాగర్ దాతగా పేదలకు ఆహార పోట్లాలు పంపిణీ జరిగింది. కోడూరు టౌన్లోని లక్ష్మీ ప్యారడైజ్ థియేటర్ వెనుక ఉన్న వలస కార్మికుల గుడిసెల ప్రాంగణంలో సుమారు 150 మందికి పైగా భోజనం ప్యాకెట్లను అందించడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ అత్యవసరం అయితే తప్ప బయటకు రావోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చవాకుల రెడ్డి మణి, నగరి పాటి మహేష్, సింగిరి రాజ్ కుమార్, వాయిల పాటి శ్రీనివాస్, నల్లంసెట్టి మురళీ, మల్లెల హరి మరియు జనసేన మైనారిటీ నాయకురాలు షేక్ హాలీమా పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl